# పొంచి ఉన్న ప్రమాదం

## పట్టించుకోని అధికారులు రాజకీయ నాయకులు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 7: భద్రాద్రి కొత్తగూడెం బస్టాండ్ పరిధిలో బస్టాండ్ లోకి బస్సులు లోనికి వెళుతున్న పరిధిలోని ఒక పెద్ద వృక్షం ప్రమాదచకటంగా మారింది చిన్న పెద్ద వాహనాలు ఆ చెట్టు కింద నుంచి వెళు తున్న సమయంలో వర్షాలు గాలి దుమ్ములు వచ్చి ఎప్పుడు ప్రమాదం వాటిలిద్దో అని వాహనదారులు ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు ఆ చెట్టు కూలి వాహనాలపై పడి ప్రాణాలు పోయే పరిస్థితి ఉందని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు ప్రజలు ప్రాణాలు పోయినంక రాజకీయ నాయకులు అధికారులు సంతాపం తెలియజేసి నష్టపరిహారం తెలియజేసి పేపర్ ప్రకటన ఇచ్చి పబ్లిసిటీ చేసుకుంటున్నారని ప్రమాదం జరగకముందే పొంచి ఉన్న ప్రమాదాన్ని కనిపెట్టి చెట్టును తీసేస్తే ప్రాణాలు ప్రజాధనం కాపాడిన వారు అవుతారని ప్రజలు అనుకుంటున్నారు మున్సిపాలిటీ ఆర్ అండ్ బి రాజకీయ నాయకులు జోక్యం చేసుకొని పొంచి ఉన్న ప్రమాదాన్ని కనిపెట్టి చెట్టును తీసేయవలసిందిగా ప్రజల కోరుతున్నారు

## భారీ వర్షం ప్రజలు అప్రమత్తంగా ఉండండి

### మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ఆగస్టు 7: జడ్చర్ల /నియోజకవర్గం పట్టణం మరియు పరిసర గ్రామాల్లో గురువారం సాయంత్రం నుండి భారీ వర్షం కురుస్తోంది. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలి ప్రజలకు సూచనలు పాత భవనాలలో నివసిస్తున్న వారు తాత్కాలికంగా సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలి. విద్యుత్ స్తంభాలు తడి కరెంటు పరికరాలు దగ్గర జాగ్రత్తగా ఉండాలి. వర్షపు నీరు చేరే లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పిల్లలు, వృద్ధులు, గర్భిణులు భద్రమైన చోట ఉండేలా చూడాలి మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నియోజకవర్గం ప్రజలను కోరారు.

## ఇసుక ట్రాక్టర్ యజమానులు సరైన పత్రాలు కలిగి ఉండాలి

### ఎస్ ఐ రాజ కుమార్



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 7: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ యజమానులు తప్పకుండా సరైన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని ఎస్ఐ రాజకుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాక్టర్ యజమానులు లైసెన్స్ తో పాటు ఫిట్నెస్, ఇన్సూరెన్స్ పేపర్లు ఉంచుకోవాలని లేని ఎడల తనిఖీల్లో పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలించవద్దని ఇందిరమ్మ ఇండ్లకు సూచించిన సమయం ప్రకారం సరైన సమయంలో ఇసుకను తరలించాలని తెలిపారు.



## ఘనంగా టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం

హుజూర్ నగర్ ఆగస్టు 7 (వాయిస్ టుడే ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ హుజూర్ నగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో 2025-26 విద్యా సంవత్సరం సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం నాడు ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ,టిఎస్ యుటిఎఫ్, జిల్లా కార్యదర్శి ఆర్.దామోదర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి టిఎస్ యుటిఎఫ్ కృషి చేస్తుందని, సంవత్సరాలు పాటుగా పెండింగ్లో ఉన్న ఉద్యోగ,ఉపాధ్యాయ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు .పోరాట మార్గమే ఎజెండాగా పనిచేసే ,టీఎస్ యుటిఎఫ్ ,సంఘానికి సభ్యత్వాన్ని ఇచ్చి సంఘ బలోపేతానికి తోడ్పాటు ఇవ్వడం ఉపాధ్యాయ ఉద్యమ స్ఫూర్తికి నిదర్శనం అన్నారు.ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల నుండి అనూహ్య స్పందన లభించిందని,మొదటి రోజునే అన్ని పాఠశాలలు సందర్శించి అత్యధిక సభ్యత్వాలు రాయించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ,టీఎస్ యుటిఎఫ్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు జెట్టి కమల మండల అధ్యక్ష, కార్యదర్శులు అన్నపురెడ్డి రాజశేఖర్ రెడ్డి, వడ్లానపు రామకృష్ణ,సీనియర్ నాయకులు లక్ష్మీకాంత్,చిక్కుళ్ళ గోవింద్,శ్రీనివాస్ రెడ్డి,ఇందిరాల జ్యోతి,బానోతు శ్రీను,సైదులు, ప్రభాకర్ రెడ్డి,అజయ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.





## నవజాత శిశువులకు తల్లిపాలు శ్రీరామరక్ష!

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఆగస్టు-7వాయిస్ టుడే: తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష' నవజాత శిశువులకు అమృత ఆహారం అని లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ తిరుమల్ రావు, మూడు వందల ఇరవై జి జి.ఈ.టి. కో-ఆర్డినేటర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా హంగర్ రిలీఫ్ కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్ లు అన్నారు. సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని నరసయ్య పల్లి గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులు డాక్టర్ జూపల్లి తిరుమల్ రావు, మూడు వందల ఇరవై జి జి.ఈ.టి. కో-ఆర్డినేటర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ల సహకారంతో గురువారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో గర్భిణీ స్త్రీలకు అంగన్వాడి కార్యకర్తలతో కలిసి సీమంతం కార్యక్రమంలో భాగంగా పసుపు, కుంకుమ, గాజులు, మిఠాయి, పండ్లతో పాటు చీరలను అందజేశారు. అనంతరం ఇద్దరు చిన్నారులకు అన్నప్రాసన జరిపించి, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కలిగించారు.ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ స్వరూప రాణి మాట్లాడుతూ, తల్లి తన బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల బిడ్డకు తల్లికి విడదీయరాని, అనుబంధం ఏర్పడుతుందని తెలిపారు. అలాగే లయన్స్ క్లబ్ సమాజానికి అవసరమైన అనేక వినూత్నమైన సేవా కార్యక్రమాలను చేపట్టి, సమాజ అభ్యున్నతికి కృషి చేస్తుందని కొనియాడుతూ, క్లబ్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, మూడు వందల ఇరవై జి జి.ఈ.టి. కో-ఆర్డినేటర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా హంగర్ రిలీఫ్ కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, పూసాల సాంబమూర్తి, తమ్మనవేణి సతీష్, ధీకొండ భూమేష్, కోదూరి వెంకటేశం, కన్న రమేష్ గౌడ్, పద్మనాయక వెలుమ సంఘం అసోసియేట్ డైరెక్టర్ జూపల్లి మాధవరావు, అంగన్వాడి టీచర్ సునీత, పంచాయతీ కార్యదర్శి మౌనిక, కారోబార్ సంపత్, విజయ్ కుమార్, ఆశా కార్యకర్త జమున, ఏఎన్ఎం భూలక్ష్మి, ప్రభుత్వ ఉపాధ్యాయులు రాజు లతోపాటు గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు..



## శ్రీకృష్ణదేవరాయల 10వ పట్టాభిషేకం మహోత్సవ కార్యక్రమంలో కాళ్లపాలెం బుజ్జి

కృష్ణాజిల్లా ప్రతినిధి: గుంటూరులోనీ శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన్ మందిరం లో కాపు జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు అమ్మ శ్రీనివాస్ నాయుడు ఏర్పాటు చేసిన శ్రీకృష్ణదేవరాయల 10 వ పట్టాభిషేకం మహోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్ర తెలంగాణ రాధా రంగా మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కాళ్లపాలెం బుజ్జి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా యువత అధ్యక్షులు కూరెళ్ల కళ్యాణ్, కాళ్ళరీ పెద్దిరాజు, కొట్టు రవి నాయుడు, బన్నీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## పేకాట రాయుల్ల అరెస్ట్

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 7: గ్రామ శివారులోని వరద కాలువ పక్కన పేకాట ఆడుతున్న కొందరిని అరెస్టు చేసి స్టేషన్కు తరలించినట్లు ఎస్సై రాజకుమార్ తెలిపారి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం సాయంత్రం కొంతమంది పేకాట ఆడుతున్నారని తనకు సమాచారం అందిన వేంటనే తన సిబ్బందితో వెళ్ళి పేకాట ఆడుతున్న వారిలో ఐదుగురినీ పట్టు కోగా ముగ్గురు పారిపోయారని తెలిపారు. వారు గంగాధర మండలానికి సంబంధించిన వారని తెలిపారు.వారి వద్ద నుండి 4 సెల్ ఫోన్స్ , ఒక ద్విచక్ర వాహనం ,7200 నగదును స్వాధీరం చేసుకొని పట్టుకున్న వారిని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కృష్ణా నదిలో మృతదేహం కోసం గాలింపు చర్యలు

### నాలుగు రోజులుగా వెతుకుతున్న యంత్రాంగం

### గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగిస్తున్నాం

### విజయపురి టౌన్ ఎస్ఐ ముత్తయ్య

నాగార్జునసాగర్ ఆగస్టు 7 : పర్యటక్ కేంద్రమైన నాగార్జునసాగర్ విహారయాత్రకు వచ్చిన శివ, అనే యువకుడు సోమవారం సాయంత్రము కొత్తవంతెన పైనుంచి కృష్ణా నదిలో గల్లంతయ్యారు.నాలుగు రోజులుగా మృతదేహం కొరకు స్థానిక నాగార్జునసాగర్ సీఐ శ్రీను నాయక్ ఆధ్వర్యంలో ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. గురువారము ఉదయం నుంచి సాయంత్రం వరకు స్థానిక విజయపురి టౌన్ ఎస్ఐ ముత్తయ్య,గాలిపు చర్యలో పాల్గొన్నారు. సాగర్ పోలీసులు మంగళవారం ఉదయం నుంచి,గురువారం సాయంత్రం వరకు ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది,గజ ఈతగాళ్లు,స్థానిక మత్స్యకారులు,కృష్ణా నదిలో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టిన కానీ మృతదేహం లభ్యం కాకపోవడంతో వారి కుటుంబ సభ్యులు మొత్తం కూడాచాలా బాధలో ఉన్నారు.

# కేసీఆర్‌ను జైలుకు పంపాలని కక్షతో వ్యవహరిస్తున్న కాంగ్రెస్

### కొండను తవ్వి ఎలుకను పట్టిన కాళేశ్వరం కమిటీల రిపోర్టు

### హైడ్రా పేరుతో నిరుపేదల ఇండ్లు కూల్చివేత

### రియల్ ఎస్టేట్ బ్రోకర్‌గా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డి

### మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ రాజయ్య, గండ్ర వెంకటరమణా రెడ్డి




హనుమకొండ, వాయిస్ టుడే: కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను జైలుకు పంపాలని కక్షతో వ్యవహరిస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఛీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజయ్య మాట్లాడుతూ కాళేశ్వరం కమిటీల రిపోర్టు కొండను తవ్వి ఎలుకను పట్టినట్టుందని, 605 పేజీల పూర్తి రిపోర్టు అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. నిపుణుల నివేదిక ప్రకారమే కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని, దేశంలో చరిత్రలో తొలిసారి అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసి ప్రాజెక్టును నిర్మించారు అని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమన్నారు. హైడ్రా పేరుతో హైదరాబాదులో అనేకమంది నిరుపేదల ఇండ్లను కూల్చివేశారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు మహా అద్భుతం అనే సుప్రీంకోర్టు చెప్పిందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆమోదంతో కట్టిన ఏకైక ప్రాజెక్టు.కాళేశ్వరం ప్రాజెక్టు అని రాజయ్య అన్నారు. వేసవి కాలంలో వ్యవసాయ పంటలు ఎండిపోతున్నాయని, ధర్నాలు చేస్తే దేవన్నపేట పంపు హౌజ్ మోటార్ నడిపిద్దామని మంత్రులు స్విచ్ వేస్తే తుస్ అయిందని ఎద్దేవాచేశారు. రైతుబంధు, రైతు భరోసా, అమ్మ భరోసా లేదని మండిపడ్డారు. మళ్లీ కేసీఆర్ రావాలని ప్రజలందరూ చూస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు రేవంత్ రెడ్డి మీద ఒత్తిడి తీసుకువచ్చి దేవాదుల థర్డ్ ఫేస్ పనులను పూర్తి చేయాలని.. లేకుంటే బీఆర్ఎస్ పార్టీ ఉద్యమిస్తుందని హెచ్చరించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో వర్షాలు పడిన పడకున్నా అన్నపూర్ణ రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారన్నారు. కేసీఆర్ మీద కక్షతో కమిటీ వేశారని, ఏకపక్షంగా ప్రభుత్వానికి నివేదిక అందించారని తెలిపారు. రేవంత్ రెడ్డి ఒక రియల్ ఎస్టేట్ బ్రోకర్ గా వ్యవహరిస్తున్నారని గండ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. గోదావరి నీళ్లు ప్రతిరోజు లక్షల క్యూసెక్కుల నీరు వృధాగా సముద్రంలో కలుస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ నమ్మి ఓట్లు వేస్తే మోసం చేసిందని, రైతుల మీద కక్షతో సాగునీరు ఇవ్వడం లేదని.. తక్షణమే మోటర్లు స్టార్ట్ చేసి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. దేవాదుల ప్రాజెక్టు మోటర్లు పూర్తిస్థాయిలో నడవడం లేదని, సాగునీటి మీద జిల్లా స్థాయిలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాలని గండ్ర కోరారు. జీవన్ రెడ్డి లాంటి సీనియర్ నాయకులే రేవంత్ రెడ్డికి పరిపాలన చేతకాదని మాట్లాడుతున్నారని, కేసీఆర్ ను బద్నాం చేయడానికి కూలిన పిల్లర్లను మళ్ళీ నిర్మించకుండా చేస్తున్నారని గండ్ర వెంకటరమణా రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, హరి రమాదేవి, దేవమ్మ, కర్ర సోమి రెడ్డి, నాగుర్ల కృష్ణమూర్తి, గుండె మల్లేష్, పడాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ ప్రజ్ఞ పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు



(కృష్ణాజిల్లా ప్రతినిధి)గన్నవరం: గన్నవరం శ్రీ ప్రజ్ఞ పాఠశాలలో గురువారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు ఆత్మీయత, అంకింత భావాలను పెంపోందించడంలో భాగంగా ఒకరికి ఒకరు రాఖీ లను కట్టుకుని నువ్వు నాకు రక్ష నేను నీకు రక్ష మన ఇద్దరం దేశానికి రక్ష అనే నినాదంతో అభినందనలు తెలుపుకున్నారు. గన్నవరం లోని వివిధ రకాల కార్యాలయాలు, పాఠశాలకు దుకాణాలకు వెళ్లి సమైఖ్యత భావాన్ని తెలిపారు .ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సూరి పవన్ కుమార్ , ప్రధానోపాధ్యాయురాలు శైల జ రాజరాజేశ్వరి , ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.